
## మినీకథ

శ్రీనివాసశాస్త్రి తెలుగు పండితుడు. ఒకరోజు చేతిలో దినపత్రిక పట్టుకొని చిరాకుగా అటూ, యిటూ తిరుగుతున్నాడు తన యింటి వరండాలో.



# ముద్రారాక్షసం

యల్. యస్. రావ్

"ఛీ ఛీ! ఇంత బాధ్యతా రహితంగా ఎలా పనిచేస్తారో ఏమో? నా కొంపదీసి నంత పనిచేసి. నా మానం బజారుకీడ్చేశారు. ఏ పాపం ఎరుగని నేను వీళ్ళకేమి అపకారం చేశానని—" అంటూ చిటపటలు పటపటా చ్చాయించేస్తున్నాడు ఎదురుగా ఎవరూ లేకపోయినా.

అంతలో శ్రీనివాసశాస్త్రి యింటికి వస్తున్న అతని మిత్రుడు సుబ్బరాయశాస్త్రి శ్రీనివాసశాస్త్రిని సమీపించి అతని మూమెంట్స్ చూసి కామెంట్ చేస్తూ—

"ఏమిట్రా వాసూ! ఏకాకిగా తిరుగుతూ చీకాకుపడుతున్నావ్?" అని ప్రశ్నించాడు.

అసలే చిరాకుగావున్న శ్రీనివాసశాస్త్రి యింకొంచెం విసుగుతో "నా శ్రాద్ధం—పింగా కూడూను—" అంటూ యింకొంచెం ముందుకు జరిగాడు.

"ఏమిట్రా డ్రామా రిహార్సల్స్ గానీ చేయడం లేదుగదా! సీలో నీవే మాట్లాడుకుంటూ సీరియస్‌గా ఫోజుపెట్టి స్టెప్స్ వేయడం చూస్తుంటే నీ వాలకం అదే లాగుంది. ఏమి డ్రామా ఏంటి?" అని మళ్ళీ తన అనుమాన నివృత్తికై ప్రశ్నించాడు.

"డ్రామా రిహార్సలుకాదు. యేమీకాదు గాని ఒరేయ్ సుబ్బా! నువ్వు కాసేపు మాట్లాడకు, నాకు వెర్రెత్తుతుంది."

"మరేమిట్రా నీ ఈ చిందులాట?" అడిగాడు సుబ్బరాయశాస్త్రి మిత్రుని ఆవేదన నర్థంచేసుకోలేక.

"ఏమిటా. ఇలా చూడు. నీకే తెలుస్తుంది" అంటూ తన చేతిలోని పేపరు సుబ్బరాయశాస్త్రికి అందిస్తూ ముఖం పెడగా త్రిప్పుకున్నాడు.

"విషయమేమిట్రా అంటే పేపరిస్తావేంటిరా? నీ అభిమాన పార్టీ నాయకుడెవరైనా సీటు దిగిపోవల్సి వచ్చిందా ఏమిటి? అయినా నీకీ రాజకీయ గొడవలంటే యెందుకురా అంత పిచ్చి. వేదం, నాదం గురించి వుండాలిగాని నీ యావంతాను?" అసలు పరిస్థితి నర్థం చేసుకోలేక మిత్రుడ్నడిగాడు సుబ్బరాయశాస్త్రి పేపరందుకుని.

"అఘోరించినట్టే వుందిరా! నా పరువుపోయి నే నేడుస్తుంటే యెవడో దౌర్భాగ్యపు దానయ్య సంగతి నే నెందుకు విచారిస్తాను" అంటూ తన చికాకుకు కొంత కారణం వెల్లడించాడు శ్రీనివాసశాస్త్రి.

"పరువు పోయిందా? అదేమిట్రా? నీకేంరా ఈ వూరిలోనూ చుట్టుప్రక్కలా నీ పేరు విన్నా నీ గురించి చెప్పినా యెక్కడాలేని గౌరవం ఇచ్చి ఎంతో మర్యాదగా చూస్తారు గదా. నాకాశ్చర్యంగా వుంది. అసలు సంగతేమిటో వివరంగా చెప్పు" అని మళ్ళీ అడిగాడు.

"పేపరుకి మొన్న నేనొక ప్రకటన యిచ్చాను. దాని అఘోరింపు చూడు ఎలా వుందో!" శ్రీనివాసశాస్త్రి కళ్ళల్లో ఎర్రని నిప్పు కణికలు కదులుతున్నట్లనిపించింది సుబ్బరాయశాస్త్రికి.

"ఎక్కడరా? ఏది? ఏం ప్రకటన?" సుబ్బరాయశాస్త్రి సావధానంగా అడిగాడు.

"అదే! ఆ మొదటి పేజీలోనే ప్రత్యే

**ఇక నా గురించి :—**



పూర్తిపేరు : లక్కోజు శ్రీనివాసరావు
విద్య : బి.ఏ.డిగ్రీ ఆంధ్ర యూనివర్శిటీ ద్వారా పుచ్చుకున్నాను. ప్రస్తుతం ఎం. ఏ. (తెలుగు) చదువుతున్నాను ప్రైవేటుగా (శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ).
వయస్సు : 38

కంగా విజ్ఞానదాయక విషయాలు ఆసక్తికరంగా పాఠకులు చదవాలని ప్రకటిస్తారే అక్కడ- ఆ కుడివైపు ప్రకటన చదువు- అర్థమవుతుంది నీకే" అని పడక కుర్చీలో ఆ పక్కకీ. ఈ పక్కకీ కదుల్తూ చురచురలాడే చూపుల్తో అతని కోపకారణం వెల్లడించాడు.

సుబ్బరాయశాస్త్రి తన చూపును ఆపేపరు మొగటి పేజీ కుడివైపు సైభాగంలోకి ప్రసరింప చేశాడు ఆసక్తికరంగా.

ఆ ప్రకటనలో అతని మిత్రుని దీనావస్థకు, కోపతాపాలకు కారణం, అతని మిత్రుడు వేసే శివతాండవానికీ, అతని దూషణ భూషిత వాక్యాలకీ కారణం అర్థమయిందతనికి. కానీ మిత్రుణ్ణి ఆటపట్టిద్దామన్న తలంపుతో సుబ్బరాయశాస్త్రి తన ప్రకటన కనబడలేదనట్లు "ఎక్కడరా ?" అని మిత్రుడ్ని కవ్వించాడు.

కారకారా మండుతున్న శ్రీనివాసశాస్త్రి శరీరం ఉష్ణోగ్రత అధికమవుతుండగా ఒళ్ళు కంపిస్తున్నంతపనిగా చెప్పాడిలా- "సరిగా చూడరా వేళాకోళమాడక! నా కసలే వొళ్ళు మండుతూంది. మిరియాల గింజ అంతక్షరాల్తో కొట్టొచ్చినట్టు మన స్పష్టంగా యెంతో కష్టపడి అచ్చువేశాడా రాక్షసుడెవడో."

మిత్రునికోపం పరిధి దాటుతూందని తెలిసి యింకా బాధపెట్టడం యిష్టంలేక శాంతింపజేద్దామనే తలంపుతో పైకి ఆ ప్రకటన (సారాంశం) గట్టిగా చదివాడు. ఆ ప్రకటన యిలా అచ్చువేయబడి వుంది:

ప్రకటన

"28-2-81వ తేదీ (శనివారం) మధ్యాహ్నం గూడూరునుండి విజయవాడ వైపు పోయే హౌరా ఎక్స్ ప్రెస్ లో ప్రయాణంచేసిన శ్రీ చింతా శ్రీనివాస శాస్త్రిగారి పరుపుపోయింది. దొరికనవారు ఈ క్రింది చిరునామాకు అందజేసిన తగిన బహుమతి యివ్వబడును. దానిలో కొన్ని ముఖ్యమైన కాగితాలు వుండడం వలన అతిత్వరలో తెచ్చి యివ్వ ప్రార్థన."

"ఓహో ! యిదటరా ! నీ బాధ." అంటూ సుబ్బరాయశాస్త్రి శ్రీనివాసశాస్త్రి క్షోభనర్థం చేసికొన్న వాడిలా అడిగాడు.

"ఈ ప్రకటనను ముద్రించిన ఆ రాక్షసుడ్ని..." అంటూ ఉద్రేకంతో ఊగిపోతున్న మిత్రుని ఓదారుస్తూ సుబ్బరాయశాస్త్రి—

"అది ముద్రారాక్షసంలేరా" అని నచ్చచెప్పి చల్లబరిచాడు. "పరుపు అనే పేసుంటాడు. కాస్తయింకు ఎక్కువపడి తలకట్టు కల్పిపోయుంటుంది-పాపం పేపరు వాళ్ళని నిందించకురా." అన్నాడు.

## మినీకథ

# సానుభూతి



విశాలంగా వున్న మైదానం నిశ్శబ్దంగా వున్న స్మశానంలా వుంది. ఓ మూలగా విసిరేసినట్టున్న ఎస్. పి. ఆఫీసు కొత్తగా కట్టిన ఖరీదైన పాలరాతి గోరీలా గంభీరంగా వుంది.

శవంమీద చల్లిన మురిగింజల్లా వున్నారు, అక్కడచేరిన సుమారు నాలుగైదు వేలమంది నిరుద్యోగులు. అందరి కళ్ళల్లోనూ ఆశాజ్యోతి గాలిలో పెట్టిన దీపంలా రెపరెపలాడుతోంది.

మధ్యాహ్నం పన్నెండయింది. సూర్యుడు నిప్పులు కక్కుతున్నాడు శ్రీహరి వొళ్ళంతా చెమట్లు కమ్మింది ఒంటిమీదున్న పాతచొక్కా పిండి ఆరబెట్టుకోవడానికి రెడీగా వుంది. కడుపులో రెండ్రోజుల వయసున్న ఆకలి కేక లేస్తోంది. శరీరం తోటకూర కాడలా వాడిపోయి వుంది. చేతిలో సర్టిఫికేటు వున్న ఫైల్ క్షణక్షణానికి బరువుపెరిగిపోతోంది ఎస్. పి. స్వయంగా రిక్రూట్ చేస్తున్నాడు కానిస్టేబుల్స్ని. పేపర్లో ప్రకటన చూసి విశాఖపట్నం నుంచి విజయనగరం వచ్చాడు శ్రీహరి ఉదయం ఆరు గంటలకే ! ఆరు గంటలకే సెలక్షన్ మొదలయింది. తొంభయి మందిని తీసుకుంటారట ! నాలుగువేలమందికి పైనే వచ్చారు. సగానికి పైగా గ్రాడ్యుయేట్స్. సదోవంతు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ! అందరివంకా కలియచూసి నిరాశగా నిట్టూర్చాడు శ్రీహరి.

'ఈ ఉద్యోగం నాకు రావాలి దేవుడా ! రావాలి!' కనిపించనిదేవుళ్ళందరికీ మనసులోనే మొరపెట్టుకున్నాడు శ్రీహరి. తను హాజరయిన ముప్ఫయ్యారవ ఇంటర్వ్యూ యిది. ఇదివరకు తాను పోస్ట్ గ్రాడ్యుయేట్ నన్న అహంభావం మనసు మారుమూలల్లో ఎక్కడో వుండేది! ఇంపై ఇంటర్వ్యూల తర్వాత ఆ అహంభావం పోయింది. ఇప్పుడు వేదాంతి అయిపోయాడు శ్రీహరి. ఆఫీసరు ఉద్యోగమయినా, ఆఫీసులో ప్యూను ఉద్యోగం. ఇప్పుడు ఇంటర్వ్యూ కొచ్చిన కానిస్టేబుల్ ఉద్యోగం అన్నీ ఒక్కలాగే వున్నాయి శ్రీహరికి. 'కన్నీరు తుడవటానికి కానిస్టేబులో, క్లీనరో—అసలు ఉద్యోగంఅంటూ వస్తే అదే పదివేలు !' అన్న స్టేజిలో ఉన్నాడు శ్రీహరి.

'ఈ ఉద్యోగంకూడా రాకపోతే !' ఈ ఊహ రావటంతోనే వొళ్ళు జలదరించింది శ్రీహరికి. విశాఖపట్నంలోని తన పాడుపడ్డ పాత పెంకుటిల్లు, అందులోని జీవచ్ఛవాలు గుర్తొచ్చాయి శ్రీహరికి. పక్షవాతంతో మంచం దిగలేని ముసలితండ్రి, శుష్కించిన దేహంతో ప్రాణాలన్నీ కళ్ళల్లో దాచుకుని ఉద్యోగం వేటలో